


22 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు....

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500కోట్లు విడుదల..


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 74 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- బుధవారం 13 మార్చి 2024




# కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఏదీ..?

- పంటలు ఎండిపోతున్నా పట్టింపు ఏదీ
- మేడిగడ్డపై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు
- వందరోజుల్లోనే కాంగ్రెస్ బండారం బయటపడింది
- కెసిఆర్ పాలనలో ఈ కష్టాలు లేవని తేలిపోయింది
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు భవిష్యత్
- కాంగ్రెస్‌ను గెలిపిస్తే వారు అన్నట్లే చేస్తారు
- ఆరు గ్యారెంటీలు కాదుకదా...అసలు పట్టించుకోరు
- కరీంనగర్ కదనభేరి సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



**కరీంనగర్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రెప్పపాటు కరెంట్ పోకుండా కరెంట్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం ఘనతేనని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. రైతులను ఆదుకోవాలని రైతుబంధు ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని, గులాబీ జెండా మాత్రమే తెలంగాణకు అండగా ఉంటుందన్నారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఘాటు విమర్శలు చేశారు. గులాబీ జెండా ఎగిరితేనే కాంగ్రెస్‌పై యుద్ధం చేయగలుగుతామని అన్నారు. లేకుంటే వారి గ్యారెంటీలను పట్టించుకోరని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్ళెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవొట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. తెలంగాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటలతో కరెంటు కోతలతో.. ఆత్మహత్యలకు, వలసలకు ఆలవాలమైన తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేశామో మీకందరికి తెలుసని అన్నారు. తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటించాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్దనే ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు. ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మోఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న

వివరాలు 2లో

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



- ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే కాంగ్రెస్‌కు అధికారం
- మహాలక్ష్మి స్వశక్తి మహిళా' పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో 'మహాలక్ష్మి స్వశక్తి మహిళ' పథకాన్ని సీఎం ప్రారంభించారు. మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే ఏపీలో పార్టీకి తీవ్ర నష్టమని తెలిసినా మనకు రాష్ట్రం ఇచ్చారు. కానీ, కేసీఆర్ పదేళ్లపాటు మహిళలు, ఆడబిడ్డలను పట్టించుకోలేదు. అందుకే మహిళల ఉసురు తగిలి ఆయన పదవి పోయింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తే.. కేసీఆర్ కుటుంబానికి కడుపుమంటగా ఉంది. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వద్దంటూ ఆటో డ్రైవర్లతో ధర్నా చేయించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీని కేసీఆర్ నిర్వీర్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పథకాన్ని రూ.10లక్షలకు పెంచాం. కేసీఆర్, మోదీ కలిసి రూ.400 ఉన్న గ్యాస్ సిలెండర్‌ను రూ.1200 చేశారు. మహిళలకు భారం కావొద్దని మళ్లీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ పదేళ్లు డబ్బా కొట్టారు. పదేళ్లలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలి. మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా 100 మార్కెట్లు నిర్మించి, వారి ఉత్పత్తుల విక్రయం కోసం స్టాళ్లు ఏర్పాటు చేయిస్తాం అన్నారు. సీఎం కుర్చీలో పాలమూరు బిడ్డ కూర్చుంటే కొందరికి కడుపు మండుతోంది. మహిళలు గెలిపించిన ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కేసీఆర్, మోదీ కలిసి కుట్రలు చేస్తున్నారు. రైతుల పంటలు కొనని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోదీ అన్నారు. ఈ పదేళ్లలో 20 కోట్ల మందికి ఉద్యోగాలు ఇచ్చారా? తెలంగాణ ఏర్పాటును ఆయన ఎన్నోసార్లు అవమానించారు. సోనియాగాంధీ పార్లమెంట్ తలుపులు మూసివేసి తెలంగాణ ఇచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరాలని తలుపులు మూసి బిల్లు పాస్ చేయించారఅని సీఎం వివరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలను అమల్లోకి తీసుకు వస్తున్నదని,

వివరాలు 2లో



# పదేళ్ల మోడీ విజయాలు ఇంటింటికీ చేరాలి

- తెలంగాణలో 12 ఎంపి సీట్లు గెలుపు లక్ష్యం కావాలి
- మూడోసారి మోడీ ప్రధాని కావాలన్నదే ప్రజల ఆకాంక్ష
- కాంగ్రెస్, బిఆర్ఎస, ఎఐఎం మూడూ ఒక్కటే
- బిఆర్ఎస్ పదేళ్లపాటు అవినీతితో తెలంగాణను దోచుకుంది
- అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం
- బూత్‌లెవల్ కార్యాకర్తల భేటీలో అమిత్ షా పిలుపు

**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని మోదీ గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ సోషల్ మీడియా వాలంటీర్లకు పిలుపు ఇచ్చారు. వాస్తవాలు వివరించేందుకు సోషల్ మీడియా వాలంటీర్లు కూడా బాధ్యతగా తీసుకోవాలని అమిత్ షా నిర్దేశించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీదే అధికారమని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 కంటే ఎక్కువ సీట్లు దక్కించుకుంటామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.హైదరాబాద్‌లో బీజేపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికీ బీజేపీని తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో 400 ఎంపీ సీట్లు గెలవడమే బీజేపీ లక్ష్యం అని అన్నారు. ఏప్రిల్, మేలో జరిగే ఎన్నికలతో మళ్లీ అధికారంలోకి బీజేపీ వస్తుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ 12 ఎంపీ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. అవినీతి రహిత భారత్ నిర్మాణమే బీజేపీ లక్ష్యం అని.. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడూ అవినీతి పార్టీలే అని విమర్శించారు. ఉరి ఘటన జరిగిన 10 రోజుల తర్వాత ఏం జరిగిందో గుర్తు చేసుకోవాలని.. పాకిస్థాన్ పై తమ ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్ చేసి తీవ్రవాదులను మట్టు పెట్టామని అన్నారు. ముష్కరుల ఆగడాలు సహించేందుకు ఇది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ ఇటలీకి వెకేషన్ కి వెళ్తారని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో తెలంగాణకు రూ.రెండున్నర లక్షల కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వమే సాయం చేసిందని అన్నారు. పాకిస్తాన్ నుంచి చొరబాట్లను తిప్పికొట్టామని.. పాకిస్థాన్ పై సర్జికల్ స్ట్రయిక్ చేసి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని అన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని మోదీ అంతం చేశారని గుర్తు చేశారు. 2047 నాటికి విశ్వగురుగా భారత్ అవుతుందని అమిత్ షా చెప్పుకొచ్చారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల కోసం మూడు పార్టీలు బీఆర్ఎస్ – కాంగ్రెస్ – ఎంఐఎం కలిసి పని చేస్తున్నాయని అన్నారు. ఆ మూడు అవినీతి పార్టీలే అని.. మోదీని ఓడించడమే ఆ పార్టీల ఏకైక లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుటుంబ పార్టీలు అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మజ్లిస్ చేతిలో కీలు బొమ్మలు అని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అవినీతి జాబితా పంపిస్తానని అమిత్ షా అన్నారు. వాటికి కాంగ్రెస్ నేతలు జవాబు చెప్పాకే తమపై విమర్శలు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామా. 400 ఎంపీ సీట్లను ఆయనకు కానుకగా ఇద్దామా.. అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడికి వెళ్లినా మోదీ నామస్మరణెళి. మజ్లిస్ అజెండాతోనే కాంగ్రెస్, భారాస పనిచేస్తాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ భయపడుతోంది. కాంగ్రెస్, భారాస, మజ్లిస్.. మూడూ వారసత్వ పార్టీలే. అవి కేవలం

వివరాలు 2లో

## కేన్స్ సెమికాన్ సంస్థ తరలకుండా చూడాలి

- పరిశ్రమలు తరలిపోవడం బాధాకరం: కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు చేసిన కృషి నిష్ఫలమవుతుందని మాజీ మంత్రి కెటి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. సెమీ కండక్టర్ రంగంలో అత్యంత కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్ సెమికాన్ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్ కి తరలిపోతున్నట్లు వచ్చిన వార్తలు పై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కంపెనీ గతంలో కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధమైనప్పుడు ఎన్నో ప్రయత్నాలు చేసి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించామన్నారు. కంపెనీ కొంగరకలాన్ లో ఫాక్స్ కాన్ పరిశ్రమకు దగ్గరగా భూమి కేటాయింపు కావాలంటే, కేవలం పది రోజుల లోపే అవసరమైన భూమిని కేటాయించి, కంపెనీని ఒప్పించగలిగినట్లు కేటీఆర్ తెలిపారు. అయితే ఇప్పుడు ఇదే కంపెనీ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత తెలంగాణ నుంచి గుజరాత్ కి తమ పెట్టుబడులను తరలిస్తున్నట్లు వచ్చిన వార్తల పైన కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ లో స్పందించారు. ఈ కంపెనీ క్లాంపు యూనిట్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంతో పాటు, సెమీ కండక్టర్ పరిశ్రమ ఈకో సిస్టమ్ కి అత్యంత కీలకమైనదని, ఈ పరిశ్రమ వస్తే ఈ రెండు రంగాల్లో తెలంగాణ రాష్ట్రం మరింత పురోగతి సాధించే అవకాశం ఉంటుంద న్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించి... చర్చలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోనే తమ పెట్టుబడులను కొనసాగించేటట్లు ఒప్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానంలో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆనాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరినట్లు వివరించారు. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పార్టీ. మాతోని నువ్వు గెలిచినవ్ కేసీఆర్.. నీ లెక్కేది.. బిషాద్ ఏంది అని మాట్లాడితే ఆ నాడు కేంద్రమంత్రి పదవి, ఎంపీ పదవి నేలకేసి కొట్టి రార నా కొడకా కరీంనగర్‌కు అని మళ్లీ ఇక్కడికి వచ్చిన. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో.. ఎన్ని మాయోపాయాలు చేశారో.. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గింగిరాలు కొట్టిందే నాకంటే మీకే తెలుసు. బ్రహ్మాండంగా మరోసారి ఇది పదునైన కరీంనగర్ గడ్డ బిడ్డ.. తెలంగాణ అడ్డ అనే పద్ధతిలో 2.50లక్షల మెజారిటీతో నన్ను గెలిపించి మరోసారి తెలంగాణ చైతన్యాన్ని చాటింది ఈ గడ్డ' అన్నారు. తన పదేళ్ల పాలనలో కరెంట్ కోతలు లేవు...ఎకరా కూడా ఎండలేదు. ఇప్పుడు కరెంట్ లేదు. పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.తెలంగాణలోని 33 జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం ఒక్క నవోదయ విద్యా సంస్థ కూడా ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. దేశంలోని ఒక్కో జిల్లా ఒక నవోదయ ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వ చట్టం అని కేసీఆర్ గుర్తు చేశారు. తమకు కూడా నవోదయ విద్యాలయాలు ఇవ్వాలని వంద యాభై ఉత్తరాలు మోదీకి రాశానని.. అయినా ఒక్క నవోదయ కూడా కేంద్రం ఇవ్వలేదని కేసీఆర్ ఆరోపించారు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు కూడా కరీంనగర్ లో వేయొద్దని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు పెడితే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కరీంగనర్ లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కదనభేరి భారీ బహిరంగ సభకు కేసీఆర్ హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు చేశారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఇక్కడ ఏం చేశారని ప్రశ్నించారు. రూ.5 పని కూడా చేయలేదని విమర్శించారు. అంతకుముందు ఎంపీగా ఉన్న వినోద్ కుమార్ ఎన్నో పనులు చేశారని అన్నారు. బండి సంజయ్ కు వినోద్ కుమార్ కు ఎంత తేడా ఉందో గమనించాలని కేసీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి తాను మానవ బాంబు అవుతానని మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. తాము కూడా ఇలాంటి మాటలు మాట్లాడగలమని అన్నారు. ఉద్యమ సమయంలో సన్నాసులు, దద్దమ్మలు లాంటి ఘాటు వ్యాఖ్యలు తాను కూడా మాట్లాడానని.. పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు తాను ఎప్పుడూ ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడలేదని గుర్తు చేశారు.'కొన్ని సందర్భాల్లో అత్యాశకో, దురాశకో పోయి ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఇప్పుడు 100 రోజుల్లోనే కాంగ్రెస్ పాలన ఎలా ఉందో చూస్తున్నరు. ఆరు చందమామలు, ఏడు సూర్యులు పెడతం అని మాట్లాడిన్రు. ఇవాళ నోటికి మొక్కాలే. 400 హామీలిచ్చిన్రు. ఇప్పుడు రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతం అని ఓ మంత్రి అంటడు. బిడ్డా.. రైతుల చెప్పులు చానా బందోబస్తు ఉంటయ్. ఆరు గ్యారంటీల గురించి అడితే.. పండబెట్టి తొక్కుతా, పేగులు మెడలో ఏసుకుంటా.. పెండ మొకానికి రాసుకుంటా.. చీరుతా సంపుతా, మానవ బాంబునైతా అని మాట్లాడుతున్నడు. తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇది గౌరవమా? ఇది ముఖ్యమంత్రి మాట్లాడే భాషనా?' అని కేసీఆర్ మాట్లాడారు.' నీకు ఏ పరిస్థితి దొరికిందో ముందుకు ఒక మార్గం వేసుకొని సక్రమంగా పని చేయాలి. మొన్నటిదాకా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంది. ఇప్పుడు ప్రజలు మీకు అధికారం ఇచ్చిన్రు.. మాకు అభ్యంతరం లేదు. మాకంత ఈర్ష కూడ లేదు. నువ్వు మాకన్నా కుడిచేయి పని చెయ్.. కావాలంటే మాకంటే మంచిగా పని చెయ్. మంచి పేరు తెచ్చుకో. మాతోని పోటీ పడేటట్లు చూసుకో. అంతేకానీ, చీరతము, పండబెట్టి తొక్కుతము.. రైతు బంధు అడిగితే చెప్పుతోని కొడతము లాంటి మాటలు వద్దన్నారు.కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపునిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవబాంబు అయితమని మాట్లాడవచ్చునా ? మాకు మాట్లాడరాదా? తిట్టాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? ఇవాళ గియాళకు మొదలుపెడితే రేపు గియాళ వరకు మాట్లాడొచ్చు. నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను. తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను. సమైక్యవాదం.. సమగ్ర అభివృద్ధి అంటే.. సన్నాసున్నాలారా ఏదిరా అని మాట్లాడిన. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేళ్లలో ఒక్కరోజు, సందర్భంలో దురుసుమాటలు విన్నరా? నేను చెప్పే మాటలపై ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం' అన్నారు. కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే ఈ నేల పులకించిపోయిందని బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కదనభేరి సభలో గుంగుల కమలాకర్ ప్రసంగిస్తూ.. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు కేసీఆర్ ఈ కరీంనగర్ గడ్డ నుంచే సింహగర్జన చేశారని, ఆ తర్వాత విజయవంతంగా లక్ష్యాన్ని సాధించారని గంగుల గుర్తుచేశారు. దళితబంధు, రైతుబంధు లాంటి పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి నుంచే ప్రారంభించి సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిందని చెప్పారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ కరీంనగర్ గడ్డ నుంచే కదనభేరి మోగించేందుకు కేసీఆర్ వచ్చారని అన్నారు. ఈ కదనభేరితో లోక్‌సభ ఎన్నికల కదనరంగంలో దూకి ఘన విజయం సాధిద్దామని పిలుపు నిచ్చారు. పార్లమెంటులో కొట్లాడి కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా మార్చిన ఘనత అప్పటి మన ఎంపీ వినోద్‌కుమార్‌కే దక్కుతుందని గంగుల అన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇస్తున్నారు. ఇందులో భాగంగా 'మహాలక్ష్మి స్వశక్తి' మహిళా కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నాడు ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను సీఎం ప్రకటించారు. మహిళలు ఉత్పత్తి చేసే ప్రతి వస్తువును అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించేందుకు మహాలక్ష్మి గ్రూప్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నెలరోజుల్లో శిల్పారామం పక్కన ఈ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే మహిళా శక్తి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మహిళల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చామన్నారు. మహిళల అభివృద్ధికి అనేక పథకాలు చేపడుతున్నా మన్నారు. గత ప్రభుత్వం హయాంలో మహిళలు కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహాలక్ష్మలను చేస్తామన్నారు. సోనియా మాటయిస్తే వెనక్కి వెళ్లరు.. మా నాయకురాలు సోనియా అనిగర్వంగా చెప్పుకుంటామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సోనియా ఇచ్చిన మాట ప్రకారం.. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణంతో జర్నీ ప్రారంభించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టిస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ అడ్డుకుంటుంద న్నారు. 90 రోజుల్లో 25కోట్లమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు. మహిళా శక్తి సహకారంతో కేసీఆర్ ను బండకేసీ కొట్టి 100 మీటర్ల గోతిలో పాతిపెట్టి అధికారంలోకి వచ్చామన్నారు. అడ్డొస్తే బీఆర్ ఎస్ పైకి ప్రగతి రథాలు ఎక్కిస్తామన్నారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీదర్ బాబు, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## 22 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు....



**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** మహానగరంలోని నెక్లెస్ రోడ్డులో కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జెండా ఊపి వీటిని ప్రారంభించారు. ఎలక్ట్రిక్ బస్సులన్నీ నాన్ ఎసి బస్సులు అని గ్రేటర్ అధికారుల తెలిపారు. పాత మెట్రో బస్సుల స్థానంలో వీటిని తీసుకొచ్చామని వివరించారు. ఈ బస్సుల్లోనూ మహిళలు ఆధార్ కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మియాపూర్, హెచ్‌సియు, బిహెచ్ఇఎల్, రాణిగంజ్, కంటోన్మెంట్ డిపోల్లో 33 కెవి పవర్ లైన్ల సహాయంలో ఈ బస్సులకు ఛార్జింగ్ చేయనున్నారు. ఆగస్టు నెలలో అద్దె ప్రాతిపదికన 500 బస్సులను ఆర్‌టిసి సంస్థ రన్ చేయనుంది. ఆర్‌టిసి సంస్థ సొంతంగా మరో 565 డీజిల్ బస్సులను కొనుగోలు చేయనున్నట్టు సమాచారం. మరో 440 బస్సుల్లో 300 మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు కాగా 140 ఆర్డినరీ బస్సులు ఉన్నాయి. అన్ని బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం చేయాలని ఆర్‌టిసి సంస్థ సూచించింది.

## చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్..?



**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బిఆర్ఎస్..త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల కోసం బిఆర్ఎస్ కసరత్తులు చేస్తుంది. గత ఎన్నికల్లో అభ్యర్థుల విషయంలో తప్పు చేసిన కేసీఆర్..ఈసారి గెలుపు గుర్రాలకే టికెట్ ఇచ్చి విజయం సాధించాలని చూస్తుంది. ఈ క్రమంలో అభ్యర్థుల వేటలో కేసీఆర్ కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బోయిన్ పల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ , మహబూబాబాద్ నుంచి మాలోతు కవిత, ఖమ్మం నుంచి నామ నాగేశ్వరరావుల పేర్లు ప్రకటించారు. ఇక మహబూబ్ నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ బరిలో ఉండే ఛాన్స్ ఉంది.ఇక చేవెళ్ల బరిలో సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి ఉంటారని మొదట అందరూ భావించారు. కానీ చివరికి తాను పోటీ చేయబోనని ఆయన వెల్లడించారు. దీంతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ను బరిలోకి దించేందుకు కేసిఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ కు బరిలోకి దించితే మంచి ఫలితం వస్తుందని ఆయన భావిస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని వినికిడి.

## యాదాద్రి ఆలయ ఘటన..కావాలనే చిన్న పీటపై కూర్చున్నా: భట్టి



**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న సీఎం రేవంత్ రెడ్డితో పాలు పలువురు మంత్రులు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న సంగతి తెలిసిందే. అయితే, పూజలో కూర్చున్న సందర్భంగా రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పెద్ద పీటలపై కూర్చోగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిన్న పీటపై కూర్చున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్, బీఎస్పీలు విమర్శలు గుప్పించారు. దళిత నేతకు దేవుడి సమక్షంలో తీవ్ర అవమానం జరిగిందంటూ విమర్శలు ఎక్కుపెట్టాయి.ఈ నేపథ్యంలో మల్లు భట్టి మాట్లాడుతూ యాదాద్రిలో జరిగిన ఘటనై అర్థం పర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశామని కావాలనే తాను చిన్న పీట మీద కూర్చున్నానని చెప్పారు. బంజారాహిల్స్ లో జరిగిన సింగరేణి గెస్ట్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

## అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు ఇస్తాం.. కేబినెట్‌లో కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** తెల్లరేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్న వారికి కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే అర్హులైనవారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మంగళవారం సచివాలయంలో రాష్ట్రమంత్రి వర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. అనంతరం మీడియా ద్వారా కేబినేట్ లో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివరించారు. 16 కొత్త కార్పొరేషన్లు, హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్ధరణ, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లకు రూ.22,500కోట్లు విడుదల..

**హైదరాబాద్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామ ని చెప్పిన కాంగ్రెస్ ఈ పథకం అమలు కోసం నిధులను విడుదల చేసింది. మంగళవారం సచివాల యంలో రాష్ట్రమంత్రి వర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. అనంతరం మీడియా ద్వారా కేబినేట్ లో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివరించారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పా రు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.




## పదేళ్ల మోడీ విజయాలు ఇంటింటికీ చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తాయి. ఓబీసీల గురించి ఆ మూడు పార్టీలు ఎప్పుడైనా ఆలోచించాయా? కేవలం వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తాయి. కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయం. తెలంగాణ ప్రజలు భాజపాకు 12 ఎంపీ సీట్లు తగ్గకుండా ఇవ్వాలి. మోదీ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.6వేల చొప్పున వేస్తూ.. అండగా ఉంటోంది. వచ్చే ఐదేళ్లలో దేశమంతటా.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తాం. ఇప్పటికే 14 కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్ల యూపీఏ పాలనలో తెలంగాణకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మోదీ పాలనలో ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు వచ్చాయి. భాజపా ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదని వివరించారు. బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుందన్నారు. కవిత లిక్కర్ స్కాం, మియాపూర్ భూ కుంభకోసంణ బీఆర్ఎస్ పాపమే అన్నారు. పదేళ్ల పాలనలో మోదీ సర్కార్ పై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ విఫలం అయ్యాయ న్నారు. రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తుంటే.. మోదీ మాత్రం దేశంకోసం పోరాడుతున్నారని అన్నారు. మోదీ సర్కార్ పేదల పక్షపాతి అన్నారు హోంమంత్రి అమిత్ షా. ట్రిపుల్ తలాక్ చట్టంతో ముస్లిం మహిళకు న్యాయం చేశామన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ కుటుంబ పార్టీలన్న ఆయన.. తెలంగాణ అభివృద్ధి బీజేపీ సాధ్యమన్నారు. తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పారు. ప్రధాని మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖామన్నారు. కాంగ్రెస్ చరిత్ర చూస్తే అన్ని స్కాములే.. దేశంల 12 లక్షల కోట్ల అవినీతికి కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారు హయాంలో నిత్యం బాంబు పేలుళ్లు జరిగేవన్నారు హోంమంత్రి అమిత్ షా. మోదీ నేతృత్వంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందింది. రాష్ట్ర అభివృద్ధికి మోదీ నిధులు కేటాయించారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకున్నది. కేసీఆర్ నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్నిఎదగనివ్వలేదు. రాహుల్ గాంధీ, పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు తెలంగాణలోని బిల్డర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన అనుచరలుఉ ఇక్కడ వసూళ్లకు దిగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ వసూళ్ల పార్టీ అన్నారు. శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి. కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితి అని బండి సంజయ్ అన్నారు. వంద రోజులు దాటిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయి. ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే రూ.5లక్షల కోట్ల బడ్జెట్ కావాలి. రేషన్‌కార్డు నిబంధన పెట్టి లబ్ధిదారులకు కోత పెడుతున్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడి జైలుకు వెళ్లింది భాజపా కార్యకర్తలు. మా శ్రేణులు ఎప్పుడూ కుటుంబాల గురించి ఆలోచించలేదని బండి సంజయ్ అన్నారు.

# దేశంలో ఐఐటి - నీట్‌లో మంచి కోచింగ్ సెంటర్ వైబ్రంట్ అకాడామి

**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ప్రతిష్ఠత్మాకమైన విద్యాసంస్థలైన ఐఐటి, నిట్, ఐఐటి ,నీట్ వంటి సంస్థలలో సీటు సాంధించుటకు బెస్ట్కొచింగ్ ఇన్స్టిట్ వైబ్రంట్ అకాడామి అని కోట వైబ్రంట్ అకాడమి ల డైరెక్టర్ విమల్ కుమార్ జైశ్వాల్ పేర్కొన్నారు. మంగళవారం వైబ్రెంట్ అకాడామి హన్మకొండ సెంటర్ ఆఫీస్ ప్రారంభం సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. సౌత్ ఇండియాలో వరంగల్ లో మొదటి కోచింగ్ సెంటర్ను ప్రారంబించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఏడుగురు డెరెక్టర్స్ ,అకాడమిషన్స్-ఐఐటి బుక్స్ ఆథార్స్ ఆధ్వర్యంలో ఈ సంస్థ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటి -జేఈఈ లలో ఆన్ఇండియా ఒకటి నుండి పది ర్యాంకులను సాధించినటువంటి సంస్థగా వారు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి కాన్సెప్చువల్ నాలేడ్జి కల్పిస్తు ఐఐటి లో ప్రతి సంవత్సరం వస్తున్న మార్పులకు




అనుకూలంగా విద్యాబోధన చేసినట్లయితే.. ఐఐటి-జేఈఈ లలో మంచి ఫలితాలు సాధిస్తారని వారన్నారు. మా సంస్థలలో చదివిన అనేక వేల మంది విద్యార్థులు ఐఐటి, నిట్, ఐఐటి ,నీట్ లలో చదివి గొప్ప పొజిషన్లో ఉన్నారు అని వారు పేర్కొన్నారు. వరంగల్లాంటి పెద్దనగరంలో మంచి కోచింగ్ సెంటర్ ఆవశ్యకతను గ్రహించి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది అని వారు పేర్కొన్నారు. ఇక్కడ ప్రతి పోగ్రాం కూడా కోటా రాజస్థాన్ సెంట్రల్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంలో కోట సెంట్రల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ అనిల్ ఫతక్ మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కటి పాఠ్యపుస్తకాలను, పరీక్ష పేపర్ల లను, డిపిపి లను, అకాడమిక్ ప్లానింగ్ అంతకూడా కోటా నుండి అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా హన్మకొండ సెంటర్ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి అకాడమిడేషన్, సీనియర్ కోటా ఫ్యాకల్టి ఆధ్వర్యంలో మంచి విద్యను అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సెంటర్ అకాడమిక్ హెడ్ పులి శ్రీనివాస్ గౌడ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ రాము గుమ్మడి సెంటర్ స్టాఫ్ పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధిని సాధించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై వివిధ చేతి వృత్తులు, హస్త కళాకారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ వివిధ చేతి వృత్తిదారులకు, హస్త కళాకారులు ఆర్థికంగా ఎదగడానికి విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకొని విశ్వకర్మ పథకంతో




ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం. హరి ప్రసాద్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన పథకంతో 18 రకాల చేతివృత్తులు, హస్త కళాకారులు అనగా వడ్రంగి, స్వర్ణకార, కమ్మరి, కుమ్మరి, మేదర, రజక, నాయి బ్రాహ్మణ, పూలమాలలు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు మొదలైన వారు ప్రయోజనం పొందవచ్చున్నారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణ సహాయాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారులు, హస్త కళాకారులు పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఎలా ప్రయోజనం పొందవచ్చుననే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అధికారి శివరాం ప్రసాద్, ఎల్డీఎం శ్రీనివాస్, మెప్మా పీడీ భద్రు నాయక్, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, డీసీవో నాగేశ్వర్ రావు, వివిధ చేతివృత్తిదారుల సంఘాల నాయకులు, చేతివృత్తిదారులు, హస్తకళాకారులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై సెక్రటేరియట్‌లో రాష్ట్ర అధికారులతో సమీక్ష సమావేశం

**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో జిల్లా ఇంచార్జి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలోజి కళాక్షేత్రం నిర్మాణ పనులకు అదనపు బడ్జెట్ ఏమైనా అవసరం ఉంటే బడ్జెట్ రిలీజ్ చేసి పనులు వేగవంతం చేయాలని, అలాగే భద్రకాళి మాడ వీధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే స్మార్ట్ సిటీ నిధులను వీలైంత తొందరగా రిలీజ్ చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత అతి పెద్దనగరం వరంగల్ కాబట్టి పనులను పెండింగ్ లో పెట్టకుండా అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు నిదులు కేటాయించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ సెక్రెటరి దానం కిషోర్, ఈఎన్ సి అధికారి శ్రీధర్, సెక్రటేరియట్ అధికారులు పాల్గొన్నారు.



# దమ్ముంటే ఐదు సంవత్సరాలు పార్టీ మారకుండా ఉంటావా ధర్మారెడ్డి?

**- పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

**పరకాల,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీని, పరకాల ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లాకు లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పార్టీ మారిన వారితో పార్టీకి నష్టం లేదని విమర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాది పార్టీలో పనిచేసిన తెలంగాణ సాధించిన తర్వాత నీ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ పార్టీలో చేరిన ధర్మరెడ్డి నీవు పార్టీ మారిన వారిని విమర్శించడం విడ్డురమని అన్నారు. నీలాంటి స్వార్థపరులను పరకాల ప్రాంతంలో ఉండధనే ఉద్దేశంతో ప్రజలందరూ నిన్ను ఓడించారని ఈ ప్రాంతంతో సంబంధం లేని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ఏ పని చేసినా నీ స్వార్థం కోసమే ప్రారంభించి నీ అనుచరులకు కట్టబెట్టిన ఘనత నీదని పరకాల అభివృద్ధి కాకుండా నిరోధించిన వ్యక్తి ఎవరంటే పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని ఆగ్రహించారు. ఎక్కడ ఖాళీ స్థలం కనబడ్డ కబ్జా చేస్తూ వేయ్యిల కోట్ల ఆస్తులు సంపాదించిన ధర్మారెడ్డి ని ప్రజలందరూ బొంద పెట్టారని అన్నారు. శ్రీనివాస కాలనీలో కాలనీ కన్నా 6 ఫీట్ల ఎత్తు సైడ్ డ్రైనేజీ కాల్వను పెంచడం వర్షాకాలంలో శ్రీనివాస కాలనీ పరిస్థితి నీళ్లలో మునిగిపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ స్వార్థం కోసం ఎత్తు పెంచి నీ కాంట్రాక్టు డబ్బుల కోసం కాలనీకి అన్యాయం చేశారని ఆ కాలనీకి ధర్మారెడ్డి వెళ్తే వారు తరిమి కొడతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో నీళ్లు నిధులు ఇవ్వట్లేదని విమర్శిస్తున్న ధర్మారెడ్డి మీ ప్రభుత్వంలో 140 కోట్లు పెట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు వలన ఎవరికి ఉపయోగపడిందని 40 కోట్ల కమిషన్ కోసం కక్కుర్తి పడి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యత లేని ప్రాజెక్టును నిర్మించి ప్రజల ఆస్తిని కొల్లగొట్టాడని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయలేదని విమర్శిస్తున్న ధర్మారెడ్డి వంద



రోజులు కాకముందుకే తెలంగాణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కనపడతలేవా అని ప్రశ్నించారు . మీ ప్రభుత్వంలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్ 50 నుండి 80 లక్షల అప్పులపాలై ఆవేదన చెందుతున్న విషయం మీకు తెలవదాని వారందరినీ ముంచిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి అని సర్పంచులు తిట్టుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువదని చెప్తున్న ధర్మారెడ్డి మీ ఎంపీ అభ్యర్థి ఎవరో చెప్పాలని కాంగ్రెస్ పార్టీకి భయపడి ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో ఎంపీ అభ్యర్థిగా నిలబడేందుకు వ్యక్తి లేడని ఎద్దేవ చేశారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి ఒక డిపాజిట్ కూడా రాదని చెప్పారు. నీవు ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీని పట్టుకొని ఉండవని త్వరలోనే పార్టీ మారుతావని అన్నారు. ధర్మారెడ్డి వలన పరకాల తీవ్ర నష్టాల్లో ఉన్నదని గ్రహించి ప్రజలు పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించుకున్నారని అన్నారు. పరకాల ఎమ్మెల్యే సామాన్య ప్రజలకు న్యాయం చేసే వ్యక్తి అని ఆయన నర్సంపేటను ఎంతో అభివృద్ధి చేశాడని, ఇకనుండి పరకాల కూడా ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగులు ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్నారని కెసిఆర్ 10 ఏళ్లు పరిపాలిస్తే 50 సంవత్సరాల అభివృద్ధి వెనుకకు పోయిందని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే చల్లా ధర్మారెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, ఏకు రాజు, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వరరావు, ఒంటేరు రామ్మూర్తి, పసుల రమేష్, నల్లెలు అనిల్, మార్క రఘుపతి, కోడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణమూర్తి, నారగోని కుమారస్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి రాష్ట్ర వాణిజ్య కమిటీలో కాజీపేట మహేందర్‌కు దక్కిన అరుదైన గౌరవం




**హనుమకొండ జిల్లా స్టాపర్, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కమిటిలో వరంగల్ వాసులకు నలుగురికి చోటు దక్కినట్లు పార్టీ వరంగల్ పార్లమెంటరీ అధ్యక్షుడు అర్షనాపల్లి విద్యాసాగర్ రావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం వాణిజ్యవిభాగం పూర్తిస్థాయి కమిటీని నియమించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాలమాల మహేందర్, రాష్ట్రప్రధాన కార్యదర్శిగా అనిశెట్టిసతీష్, కార్యదర్శులుగా తౌటం సంపత్, బైరి శేషాద్రి, ఎం. సుధాకర్ల ను నియమించినట్లు విద్యా సాగర్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలమాల మహేందర్ మాట్లాడుతూ.. టీడీపీ ఆశయాలను పూర్తి నిబద్ధతతో పేద ప్రజలకు అందిస్తానని ఆయన అన్నారు తమకు ఈ పదవి రావడానికి సహకరించిన పార్లమెంటరీ అధ్యక్షుడు అర్షనాపల్లి విద్యాసాగర్ రావుకి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

## రాష్ట్ర హజ్ బోర్డ్ చైర్మన్ ఖుస్రో పాషాను కలిసిన కార్పొరేటర్ రవీందర్ యాదవ్



**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డ్ చైర్మన్ గా ఖాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి, కాంగ్రెస్ నేతలు సిద్దిరాజుయాదవ్, నాగేష్, రాజ్ కుమార్, తదితరులున్నారు.


## ఉచిత శిక్షణ కోసం దరకాస్తుల ఆహ్వానం



**హసన్‌పర్తి, మార్చి 12(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రము లోనీ ఎస్ బి ఐ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఉమెన్స్ టైలర్, బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్ కై ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ బాస రవి తెలిపారు.18 నుండి 45 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండి తెలుగులో, చదవడం, రాయడం వచ్చి ఉండాలనీ తెలిపారు. ఏప్రిల్ 1 వ తేదీ నుంచి నూతన బ్యాచ్ తరగతులు ప్రారంభమవుతాయని ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండి శిక్షణ పొందు వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి

**హనుమకొండ జిల్లా స్టాపర్, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సంయుక్త ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ఏఆర్వో వద్ద ఆ అసెంబ్లీ నియోజకవర్గ మొత్తం ఓటర్ల జాబితా ఉండాలని, అదేవిధంగా ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సమాచారం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలు ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారం, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమాచారం పంపాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీసీవో సత్యనారాయణ రెడ్డి, డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు విజయ్ కుమార్, భాస్కర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ సంతోష్‌లు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన





**గంగాధర,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం ఆర్నకొండ, రాగంపేట్, రేవెల్లి, దేశాయిపేట, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణంకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాగంపేట గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్‌కు సంబంధించిన వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల,మార్చి12(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ కు నూతనంగా సిఐగా భాద్యతలు స్వీకరించిన.డి.మల్లేష్‌ని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.జిల్లా నాయకులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ,జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు,చిట్యాల స్థానిక ఎంపీటీసీ దబ్బేట అనిల్,సీనియర్ నాయకులు పింగిలి సతీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు చింతనిప్పుల మధు,సర్వ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ప్రారంభం

**- కఠిన ఉపవాస దీక్షలకు విశేషం**

**హైదరాబాద్,మార్చ్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** నెలవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. మంగళవారం నుండి నెలరోజులపాటు ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తారు. అత్యంత కఠినమైన దీక్షలతో ఉపవాసం చేయడం ఈ మాసం విశేషంగా చెప్పుకోవాలి. ఉపవాస దీక్షలో ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోరు. వేకువజాము నుంచి సాయంత్రి వరకు పచ్చిగంగ కూడా ముట్టరు. తరవాత ఉపవాసం విడుస్తారు.ఇలా నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేయడం ముస్లిల పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు.

## చిలుక్కోయలపాడులో సిసీ రోడ్ల శంకుస్థాపన పనులు ప్రారభం

**- ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు**



**మహబూబాబాద్,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సిరోల్ మండలం చిలుక్కోయాలపాడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న ఆధ్వర్యంలో సిసి రోడ్ల శంకుస్థాపన ప్రారంభోత్సవాలు జరిగాయి.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి హాజరయ్యి గ్రామంలోని పది లక్షల వ్యాయంతో 264 మీటర్ల సీసీ రోడ్ల శంకుస్థాపన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు పల్లెల అభిరుద్ది ప్రతీ వీధిలో సి సీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఎం ఎల్ ఏ ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రనాయక్ నాయకత్వంలో నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి ఈ జి ఎస్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుడిగెం లక్ష్మీనారాయణ, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు రాము, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ గ్రామ మాజీ సర్పంచ్ నాగాడు ఉపేంద్ర- ఉప్పలయ్య,ఉపసర్పంచ్ బానోత్ బుజ్జి -వెంకన్న, గ్రామ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ వీరన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా సభకు తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు



**తొర్రూర్,మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** తొర్రూర్ పట్టణంలోని బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపేస్తాయి కార్యకర్తల విజయ సంకల్ప మహా సమ్మేళనంకు పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. పాలకుర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ పూసాల శ్రీమాన్ స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద నుండి రెండు బస్సులకు జెండా ఊపి యాత్రనుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పోలింగ్ బూత్ అధ్యక్షులు క్షేత్రస్థాయిలో కీలక పాత్ర పోషించి పార్టీ గెలుపులకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజలతో మమేకమై కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అవగాహన కల్పి ప్రజలను బిజెపి వైపు ఆకర్షించులయ్యే విధంగా కృషి చేసేందుకు ఈరోజు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆ పై స్థాయి కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరోసారి అఖండ విజయం సాధించడానికి ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ , రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు నరేష్ కుమార్ ,రాష్ట్ర, జిల్లా ,మండల శక్తి కేంద్రం ఇన్చార్జీలు వివిధ మోర్చాల బాధితులు మరియు పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యాణి సకల కళా వేదికలో జాతీయస్థాయి కీర్తి రత్న పురస్కార పత్రం , మధుర గాన కళారత్న బిరుదును పొందిన ప్రముఖ గాయకుడు వి.వి.రెడ్డి

**- స్వర్ణ కంకణం అందించిన ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు**




**ఖమ్మం,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి) :** కరీంనగర్ లో జరిగిన ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జై భారత్ 2024 అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి కి ఆర్యాణి సకల కళా వేదిక సంస్థ సభ్యులు స్వర్ణ కంకణం చేతికి తొడిగారు . అలాగే 2024 సంవత్సరానికి గాను జై భారత్ అవార్డుతో పాటు కీర్తి రత్న పురస్కారాన్ని అందజేసి “”మధుర గాన రత్న” బిరుదును ప్రదానం చేశారు . ఈ సందర్భంగా పలువురు కరీంనగర్ కళారంగ ప్రముఖుల వి.వి.రెడ్డి ని ఘనంగా సత్కరించి కళాభినందనలను తెలియజేశారు . కళా సేవకు మరియు ప్రతిభకు ప్రోత్సాహం అందజేయడంలో భాగంగా గాన కళా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి అందించిన 2024 జై భారత్ అవార్డు తో గౌరవం దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమేశ్వర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాక శ్రీధర్ , సంస్థ ప్రధాన సహాయ కార్యదర్శి శ్రీమతి మణీ రాయల్ , ప్రముఖ కవి పోర్ల వేణుగోపాలరావు , పర్యావరణవేత్త పి.రవిబాబు మరియు కళా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## మరిపెడ నుండి హైదరాబాద్ తరలివెళ్ళిన బీజేపీ నాయకులు

**మరిపెడ, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్నా కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే పోలింగ్ బూత్ సమ్మేళనంలో కేంద్ర హోమ్ శాఖ మాత్యులు శ్రీ అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు. మరిపెడ బీజేవైఎం అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు నాయకులు ఈ విజయ సంకల్ప యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా మనవి. బీజేపీ మరిపెడ పట్టణ అధ్యక్షులు లింగం నాయక్. ఓబీసీ మోర్చా అధ్యక్షులు పులి శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి హుస్సేన్ బీజేపీ సీనియర్ నాయకులు కాంతమ్మ. జనార్దన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత పట్టణ నాయకులు బూత్ అధ్యక్షులు వెంకటేష్. బాలాజీ. పండు. సంపత్. బీజేవైఎం ఉప అధ్యక్షులు నాగ నాయక్. ఈ కార్యక్రమనికి తరలించడం జరిగింది.



## మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే




**తొర్రూర్, మార్చి 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం తోరూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రోజున 2024౬ 2025 సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. శాసనసభ్యురాలిని కమిషనర్, పాలకవర్గం పూల బొకేతో స్వాగతించారు.బడ్జెట్ చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభించారు. వైస్ చైర్మన్ జినుగురు సురేందర్ రెడ్డి పాల్గొన్న సమావేశంలో 2024 2025 సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయ వ్యవహారాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో కమిషనర్ శాంతి కుమార్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ వార్డుల వారిగా వచ్చే ఏడాది పాటు అభివృద్ధి పనులపై పాలకమండలితో చర్చించారు. 39 కోట్ల 19 లక్షల బడ్జెట్ ప్రవేశ పెట్టడం అభినందనీయమని ఆమె అన్నారు. మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యే విధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలని పేర్కొన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు దాహం తీరేందుకు తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని, సిబ్బంది తక్కువగా ఉండటంతో సానిటరీ సిబ్బందిని పెంచుటకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అన్నారు.తొర్రూర్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏమని శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అకౌంటెంట్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం పోస్టర్‌ను ఆవిష్కరించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్

**- మార్చి 9 నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం నిర్వహణ**


**- చిరుధాన్యాల వినియోగం పెంచేలా విస్తృత ప్రచారం కల్పించాలి**



**పెద్దపల్లి జిల్లా,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోషణ పక్షం పోస్టర్ ను అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 9 నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం క్రింద నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.మనకు కొర్రలు, అరికెలు, ఊదలు, సామలు, అండు కొర్రేలు మొదలగు ఐదు రకాల చిరు ధాన్యాలు అందుబాటులో ఉంటాయని, ప్రజలలో చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని, చిరుధాన్యాలలో ఉండే పోషక విలువలు పూర్తిస్థాయిలో వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో ఉన్న కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, 5 ఏళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా చేయడమే పోషణ అభియాన్ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరం పోషణ్ పక్షం కార్యక్రమాన్ని పోషణ్ బీ పడాయి బీ, సాంప్రదాయ ఆహార పద్ధతులపై అవగాహన, గర్భిణీల, చిన్న పిల్లల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆటల ద్వారా పోషకాహారంపై ప్రచారం చేయాలని, రక్తహీనత తగ్గించేందుకు గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాలు, స్థానిక ఆహారం, సాంప్రదాయ ఆహారంపై అవగాహన కల్పించాలని, చిరు ధాన్యాలతో తయారు చేసిన సాంప్రదాయ వంటకాల పోటీలను నిర్వహించాలని, గర్భిణీల కోసం ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు నియమాల ప్రచారం చేయాలని, గర్భిణీల సంరక్షణ కోసం మగ వారికి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిపాలు ఇవ్వడంపై గృహ సందర్శన చేసి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, డిసిపిఓ కమలాకర్, పోషన్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ హసీబ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రైస్ మిల్లర్లు రైస్‌ను బిడ్డర్లకు అప్పగించాలి

**-పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా, మార్చి 12: (పిసిడబ్ల్యూ న్యూస్):** 2022-23 యాసంగి సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగికి సంబంధించిన 2.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బిడ్డర్లకు వేలంలో కేటాయించి, ఈ ధాన్యాన్ని జిల్లాలోని 132 రైస్ మిల్లర్లకు కేటాయించామన్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ కూడా మొదలుపెట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో రైతు మృతి



**బయ్యారం, మార్చి,12(పిసిడబ్ల్యు న్యూస్):** మండలంలో గంధంపల్లి,కొత్తపేట పంచాయతి పరిధిలో నివాసం ఉంటున్న నాయిని గురువయ్య కుమారుడు నాయిని వెంకట్రావు వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నాడు. వ్యవసాయంలో దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు భార్య ఉన్నారు.మృతుని మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- పిల్లల కోసం పీటీఎం నిర్వహణ అంశంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం**



**పెద్దపల్లి జిల్లా, మార్చి 12(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం పీటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు కల్పిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా గత 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యా శాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతానికి చేరుకుందని అన్నారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాల టీఎల్ఎం, బోధన పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ బోధన పద్ధతులను అవలంబిస్తున్నామని అన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు సైతం మెరుగవుతున్నా యని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా నేర్పించాలని, పాఠ్యాంశాల పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారు సొంతంగా ఆ విషయాలను తెలుసుకుని, నేర్చుకునె విధంగా క్యూరియాసిటీ కల్పించాలని, ప్రస్తుత సమాజంలో విద్య నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను సమర్థవంతంగా వినియోగించి పిల్లలకు సంపూర్ణ విద్య అందేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల కోసం పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు స్వయంగా పిటిఎం సమావేశాలకు ఆహ్వానించాలని, పిటీఎం సమావేశాల సందర్భంగా పాఠశాలను అలంకరించాలని, పండగ వాతావరణంలో పీటిఎం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పీటిఎం సమావేశంలో విద్యార్థులకు ఉన్న టాలెంట్, నైపుణ్యాలను వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించాలని, పేరెంట్స్ తో ప్రతి విద్యార్థి గురించి ప్రత్యేకంగా చర్చించాలని, ప్రతి ఇళ్ళు పిల్లలకు మొదటి పాఠశాల అవుతుందని, ఇంటి వద్ద పిల్లలకు చదువుకునేలా మంచి వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక అంతరాయాలు విద్యతో మాత్రమే తగ్గుతాయని, ఒక పిల్లవాడు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటే వారి కుటుంబ స్థితిగతులు మారతాయని, ప్రస్తుత విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం మనమంతా గట్టి పునాది వేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నిరంతరాయంగా విద్య అందించాలనే ఉద్దేశంతో రాబోయే వేసవి కాలంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేక సమ్మర్ క్యాంపుల ద్వారా పిల్లలకు కొత్త, కొత్త అంశాలు నేర్పించడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టి.ఈ.ఎల్.సి) బృందం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితమే 'చేతన' లక్ష్యం

**- ప్లాస్టిక్ రహితమే సమాజానికి మేలు**

**- కవి గాయకుడు డాక్టర్ జయరాజ్**

**- మంచి ఎక్కడున్నా తీసుకోవాలి..! సమాజం కోసం పోరాడాలి**

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**





**బయ్యారం,మార్చి12(పిసిడబ్ల్యూ న్యూస్):**నిత్యం మనం వాడే ప్లాస్టిక్ ను ఉపయోగించ వద్దని వాటి వల్ల ప్రజలకు క్యాన్సర్ తో పాటు అనేక రోగ కారక అనర్థాలు ఉత్పన్నమవుతాయని వాటి బారిన పడకుండా మనం ఉండాలని డాక్టర్, కవి, గాయకుడు జయరాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తపేట మాధురి టైల్స్ ప్రాంగణంలో చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ళ అనిల్, వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలైన అభాగ్యులకు, విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ద్వారా ఆసరానిస్తూ వారి నిజ జీవితంలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తుందని అన్నారు, వారి సేవలు పలువురికి ఆదర్శం అనీ పిలుపునిచ్చారు. నిజ జీవితంలో మనం నిత్యం ప్లాస్టిక్ బాటిల్స్, ప్లేట్స్,కవర్ లు వాడుతూ పర్యావరణ ముప్పు కలిగిస్తున్నామని,అదే విధంగా జలచరాలు వీటి బారిన పడి జీవుల ప్రాణం తీస్తున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రేపటి నుండి ప్లాస్టిక్ వాడకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ప్రతి సంవత్సరం మండలంలో చేతన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు లాప్టాప్ లు,తోపుడు బండ్లు,కుట్టు మిషన్ పంపిణీ చేయడం ఎంతో హర్షణీయమని వక్తలు కొనియాడారు, ఇలాంటి సేవ చేస్తున్న చేతన ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియ చేశారు.ఈ సదర్భంగా బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులను శాలువాతో ఘణంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.అనంతరం చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు 50 మందికి,4 గురు ఇంజనీరింగ్ చదివే నిరుపేద విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు,మహిళలకు కుత్తుమిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సబ్యులు, వైస్ ఎంపిపి తాత గణేష్, ఇల్లందు ఎంపిపి,నాయకులు సురేష్,లబ్దిదారులు సుబ్బయ్య,భూక్యా ప్రవీణ్ నాయక్,ఆకుల రవి గుణగంటి పద్మ గడదాసు వెంకన్న, రాణి,తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బిసి వాటా సాధన పోరాటంలో రాజకీయ నాయకులు కలిసి రావాలి

**- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**




**హైదరాబాద్, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**చట్టసభల్లో బిసి వాటా సాధన కోసం తెలంగాణలో కొనసాగుతున్న బిసి మహా పాదయాత్రకు ప్రతీ గ్రామంలో బ్రహ్మరథం పడుతున్నారని, బిసిల నుండి ఎదిగి బి.సి ఓట్లతో గెలిచిన నాయకులు మాత్రం చట్టసభల్లో వాటా కోసం గత 11 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న పాదయాత్ర ఉద్యమానికి మద్దతుగా కలిసి రాకపోవడం బాధాకరమని, చట్టసభల్లో వాటా కోసం జరిగే పోరాటంలో ఆయా పార్టీల నాయకులు కలిసిరావాలని, అలా కలిసిరాని నాయకులను రానున్న కాలంలో బి.సి వ్యతిరేకులుగా భావించాల్సి వస్తుందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. గత 11 రోజులుగా కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర 222 కిలోమీటర్లు పూర్తి చేసుకొని మంగళవారం నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చేరుకున్న సందర్భంగా మండల నాయకుల సమక్షంలో మహాత్మా జ్యోతరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను పూలమాలలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందూ బి.సి మహా సభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఎఐఒబిసి జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజ, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గౌడ్గే నాయకులు సింగారపు అరుణ, ఎర్ర శ్రీహరి గౌడ్, కె విజయ్ కుమార్, ఎర్రమల్ల శ్రీను లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పనిలో బి.సి లు కీలకపాత్ర పోషిస్తున్న బిసిలను ఒక కుట్ర ప్రకారమే చట్టసభల్లోకి రాకుండా చేస్తున్నారని, మహిళ బిల్లులో బిసి కోటా లేకుండా ఉన్న బి.సి నాయకత్వాన్ని నాశనం చేయచూడడాన్ని బిసిలు అర్థం చేసుకోవాలని అన్నారు. సకల సామాజిక రంగాల్లో సమాన వాటా దక్కి అభివృద్ధి జరగాలంటే బి.సి లకు చట్టసభల్లో వాటా దక్కాలని అన్నారు. బి.సి ల బతుకులు మార్చేందుకు కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్రకు ప్రజలు అండగా నిలవాలని, వాటా సాధించేవరకు విశ్రమించేది లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర నాయకులు సింగారపు అరుణ, గడిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, కుంట విజయ్ కుమార్ తదితరులు పాల్గొనగా, నార్కట్ పల్లి మండలం వివిధ సంఘాల నాయకులు బాసాని నర్సయ్య, బాసాని ఉప్పలయ్య, లక్ష్మయ్య, పైండ్ల రాంచందర్, ఎం.డి షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు వరం లాంటిది..

**జిల్లా ఒడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం..**

**నడికూడ,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆర్ గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం పేద ప్రజలకు వరం లాంటిదని జిల్లా మాజీ ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గృహలక్ష్మి పథకం హడావుడిగా ప్రారంభించినట్లు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలుకు కృషి చేస్తున్నట్లు గోల్కొండ సదానందం తెలిపారు.

# జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ఫ్యాడుల పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు



**చిట్యాల,మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి, విద్యార్థులకు ముసాపూరి రమేష్ కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు.ఇటివలే కరెంట్ తీగలు తగిలి మృతి చెందారు.రమేష్ జ్ఞాపకార్థం కోసం విద్యార్థులకు రమేష్ భార్య రమాదేవి. వారి కుటుంబ సభ్యులు ఈనెల 18వ తేదీ నుండి జరగబోయే. ఎస్.ఎస్.సి.పబ్లిక్ పరీక్షలకు. పరీక్ష ఫ్యాడులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతూ ఎస్ఎస్సి లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్.మహమ్మద్ రాజ్ ఉపాధ్యాయ బృందం.గుండ రమేష్. భాస్కర్.శివరాజు. మధుకర్. జెట్టి పరమేశ్వరి తేజస్విని. రేణుక.విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్యారంభ విద్యపై అవగాహన

**నడికూడ, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం చర్లపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ 1,2 సెంటర్లలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాల్యారంభ విద్యపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రాణి హాజరై అంగన్వాడి కేంద్రాల వద్ద బాల్య ఆరంభ విద్య ప్రాముఖ్యతను తెలియజేసే లెర్నింగ్ కార్నర్ లను పరిశీలించి ఆ లెర్నింగ్ కార్నర్ల యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయడం జరిగింది. ప్రీ స్కూల్ కిట్లను డిస్ప్లే చేస్తూ పిల్లలు తల్లిదండ్రుల కొరకు ఆట ఆధారిత ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ భీముడు లక్ష్మీ, నందిపాటి సంధ్య ఆటల ద్వారా పోషకాహార ప్రచారం, అంగన్వాడి మరియు స్కూలు కు వెళ్లే వయసు గల పిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగుల శ్రీదేవి,తల్లులు అమ్మ హారిక, ఖ్యాతం జ్యోతి, గూడూరు సునీత, గూడూరు రచన, జ్యోతి, సుశీల, అరుణ, సరోజన, అర్చన గూడూరు రమ, ప్రవళిక, శ్రీదేవి, స్వప్న, మౌనిక,లావణ్య, స్రవంతి ,శ్వేత పాల్గొన్నారు



# ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన టియుడబ్ల్యు(ఐజేయు) జిల్లా కమిటీ



**హైదరాబాద్, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాదులోని దేశోద్ధారక భవన్లో టియుడబ్ల్యు(ఐజేయు) రాష్ట్ర కమిటి అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ లో ముఖ్య అథిదిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ గౌరవ కె. శ్రీనివా సరెడ్డిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ హాలీని సత్కరించారు.అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీనివాస్ రెడ్డి గారికి వివరించి, జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని ,జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు.ళ్ల స్థలాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్ట్ కు ఉపయోగపడే హెల్త్ కార్డులను తీసుకొస్తామని సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ ,టెమ్జ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేషం మరియు ఇతరులు హాజరయ్యారు. (ఐజేయు) జిల్లా కమిటీ.మంగళవారం హైదరాదు లోని దేశోద్ధారక భవన్ లో టియుడబ్ల్యు (ఐజేయు) రాష్ట్ర కమిటి అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్లో ముఖ్య అథిదిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందించి శాలువా తో సత్కరించడం జరిగింది.అనంతరం టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ హాలీని సత్కరించారు. అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీనివాస్ రెడ్డికి వివరించి, జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిం చాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని ,జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు.ఇళ్ల స్థలాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్ట్కు ఉపయోగపడే హెల్త్ కార్డులను తీసుకొస్తామని సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ ,టెమ్జ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేషం, ఇతరులు హాజరయ్యారు.

# కలిసి పనిచేస్తాం..

**- వారి రాకతో మాకేమి ఇబ్బంది లేదు..**

**- కావాలని రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు**

**- కాంగ్రెస్ నాయకుడు దస్రు నాయక్**



**మరిపెడ, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాదరణ ఉన్న నేతలను కాంగ్రెస్ స్వాగతం పలుకుతుందని, తమకు అన్ని విధాల సహకరించిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి పార్టీలోకి వస్తే కలిసి పని చేస్తామని తాళ్ల ఊకల్ కాంగ్రెస్ నాయకుడు దస్రు నాయక్, ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల్లో ఆదరణ ఉన్న నేతలను తామెప్పటికి స్వాగతిస్తామని, గతంలోనూ తమకు అన్ని విధాలా సహకరించిన శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రాకను స్వాగతిస్తామన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కావాలని తమ నాయకులను రెచ్చగొడుతూ అసంబద్ధ స్టేట్ మెంట్ ఇచ్చేలా చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందన్న అక్కసుతోనే బీఆర్ఎస్ నేతలు కొందరు కలిసి జనాదరణ ఉన్న నేతలు తమను కలువకుండా అడ్డుపడుతున్నారని, పరోక్ష ఆరోపణలు సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తూ కాంగ్రెస్ నేతలను రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయివరకు కలిసి వచ్చే వారిని కూడగట్టుకుని ముందుకు సాగుతుందన్నారు. తాళ్ల ఊకల్ గ్రామంలో అన్ని విధాల సహకరిస్తున్న సీనియర్ నాయకుల పట్ల తమకు విశ్వాసం ఉందని, వారితో తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. తమ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాటే శిరోధార్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యకర్తల ఆకాంక్షలు, ప్రజా పాలన అందించేందుకు వీలుగా అన్ని నిర్ణయాలుంటాయని స్పష్టం చేశారు.

# సబ్బండ కులాలు ఏకమై చట్టసభల్లో బిసి వాటా సాధించాలి

**- గ్రామ గ్రామాన ఏకమవుతున్న బిసిలు**

నల్గొండ జిల్లా, **మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టసభల్లో బిసి వాటా సాధన కోసం గత 12 రోజులుగా ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బిసి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్ల ఆధ్వర్యంలో తెలంగాణలో కొనసాగుతున్న బిసి మహా పాదయాత్ర నల్గొండ జిల్లా శాలి గౌరారం మండలంలోని భైరవునిబండ, శాలి గౌరారం మండల కేంద్రం, ఉట్కూరు గ్రామాల మీదుగా ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంద కులాలుగా, వంద వర్గాలుగా విడిపోయి నిత్యం శ్రమ చేస్తూ జీవించే సబ్బండ కులాలు ఏకం కావాల్సిన అవసరముందని, ఐకమత్యంగా పోరాడితేనే చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు, ప్రణాళికలు రూపొందించే చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా లేనందునే బి.సి లు వలసలు పోవడమే కాకుండా బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని వారన్నారు. దేశ స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ పోరాటం వరకు ఎన్నో పోరాటాల్లో కీలకపాత్ర పోషించిన బి.సి లు నేడు బి.సి ల కోసం జరిగే పోరులో లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బి.సి వీరులు పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న ల జన్మస్థలాలను సందర్శిస్తూ సాగుతున్న



మొదటి దశ పాదయాత్రను ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా కలసి నడిచి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో బి సి వాటా సాధించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత ఢిల్లీ కి బి.సి దండయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత నాయకులు సింగారపు అరుణ, బుచ్చిబాబు, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, చెన్న శ్రావణ్ కుమార్, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని భిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాద్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, విశ్వపతి, కుంట విజయ్ కుమార్ తదితరులు పాదయాత్ర బృందంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు మట్ట రాజు యాదవ్, నిమ్మల గోపీకృష్ణ గౌడ్, నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ లు పాదయాత్ర బృందానికి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి మాట్లాడారు. శాలి గౌరారం మండలం





భైరవునిబండకు చెందిన మాజీ సర్పంచ్ ఈదులకంటి యాదయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం కుల పెద్ద ఈదులకంటి యాదయ్య, సైదులు గౌడ్, వాడేపల్లి లతీఫ్ ముదిరాజ్, వల్దాదుల శంకర్, రాచకొండ సైదులు యాదవ్, కుందూరు వెంకటనర్సయ్య, దండేపల్లి సైదులు, కంభంపాటి శంకర్, శాలి గౌరారం నాయకులు శ్రీకాంత్, బీసు మల్లేష్ గౌడ్, నిమ్మల నవీన్, తిరుపతి సైదులు, పడాల రమేష్, సిరబోయిన రమేష్, తాండారి సోమన్న, నిమ్మల సత్యనారాయణ, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు వెంకటేష్ పై దాడి

**- తీవ్రంగా ఖండించిన సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు)**

**మంచిర్యాల, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**నిన్న మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలం కేంద్రంలో ప్రజా జ్యోతి దళిత జర్నలిస్టు వెంకటేష్ పై రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా అట్టి విషయాన్ని ప్రజా జ్యోతి దిన పత్రికలో పని చేస్తున్న జర్నలిస్ట్ వెంకటేశ్ పై ప్రెస్ క్లబ్ సాక్షిగా వార్తలు రాస్తుండగా,నల్ల రాజీ రెడ్డి, మహా రాష్ట్ర కు చెందిన వీరన్ అతని అనుచరులతో వచ్చి మాపై వార్తలు రాస్తున్నవంటు, రేషన్ బియ్యం దందాపై నీ పత్రికలో వార్తలు రాస్తావారా అంటూ విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా రక్తం వచ్చేలా కొడుతూ హత్య ప్రయత్నం చేయడాన్ని కరీంనగర్ జిల్లా జమ్మికుంట సీనియర్ దళిత జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తీవ్రంగా ఖండించారు.దఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ ప్రభు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం న్యూస్ లైన్ యూట్యూబ్ ఛానల్ తెలంగాణ దినపత్రిక ఎడిటర్ జర్నలిస్ట్




శంకర్ పై అకారణంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు మార్నింగ్ న్యూస్‌లో చదువుతున్నాడని కక్షతో కొందరు గుర్తు తెలియని కాంగ్రెస్ గుండాలు విచక్షణ రహితంగా దాడి చేసి అత్యాయత్నం చేయడం మరువకముందే,మంచిర్యాల జిల్లా చెన్నూరు కేంద్రంలో ఉన్నటువంటి ప్రజా జ్యోతి విలేకరి వెంకటేష్ పై రేషన్ బియ్యం అక్రమ దందాదారులు చేస్తున్నటువంటి వాటిపై తను పని చేస్తున్నటువంటి ప్రజా జ్యోతి పత్రికలో వార్తలు రాస్తుండనే కారణంతో దాడి చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత జర్నలిస్టులు మరియు జర్నలిస్టులు , జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించి వెంకటేష్ పై దాడి చేసిన దుండగులను చట్ట రీత్యా చర్యలు తీసుకొని శిక్షపడేలా పోరాటం చేయాలని ఆయనకు మద్దతుగా నిలవాలని కోరారు ఇలాంటి సంఘటనలు, పునరావృత్తం కాకుండా ప్రజాపాలననే చెప్పుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ డీజీపీలు వెంటనే వెంకటేష్ కి రక్షణ కల్పిస్తూ చర్యలు చేపట్టి దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించకపోతే రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులు ఏకం అయి ప్రభుత్వంతో పోరాడుతామని హెచ్చరించారు.

# మధ్యాహ్నం అప్పుల భోజనం.. బిల్లులేవి...

**- పేద విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే 'మధ్యాహ్న భోజనం' - ఏజెన్సీలకు భారంగా మారింది.**

**- శాయంపేటలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కార్మికులు**

**- ఆరు నెలలుగా అందని మధ్యాహ్న భోజన డబ్బులు**

**- అప్పులుచేసి బడుల్లో విద్యార్థులకు వండి పెడుతున్న వంట కార్మికులు - పెరిగిన కూరగాయలు, గుడ్డు ధరలతో నిర్వాహకుల అవస్థలు - నెలనెలా వేతనాలు రాక ఇబ్బంది**

శాయంపేట, మార్చి 12 (పిసిడబ్ల్యూ న్యూస్): పేద విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే 'మధ్యాహ్న భోజనం' ఏజెన్సీలకు భారంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలో అప్పులు తెచ్చి విద్యార్థుల కడుపు నింపుతున్నారు. ప్రతినెలా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లులు ఆరు నెలలుగా అందక నిర్వాహకులు సతమతమవుతున్నారు. దీనికితోడు పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెనూ రేట్లు పెంచకపోవడంతో ఏజెన్సీలకు భోజన నిర్వహణ కష్టమవుతోంది. ప్రభుత్వం ఇచ్చే మెనూ రేటు పెరిగిన ధరలకు గిట్టుబాటు కాక, సకాలంలో బిల్లులు అందక అప్పుల పాలవుతున్నామని ఏజెన్సీ నిర్వాహక మహిళలు వాపోతున్నారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు బిల్లులు సకాలంలో అందటం లేదు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో వంట నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. వంట సామగ్రి ఇచ్చిన దుకాణదారులకు ప్రతినెలా క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ.. బిల్లులు రాకపోవడంతో నిర్వాహకులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సి వస్తుంది. వాటికి వడ్డీలు పెరిగి తడిసి మోపెడవుతుందని వంట నిర్వాహకులు చెబుతున్నారు. సకాలంలో బిల్లులు అందక వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. మరో వైపు నిత్యావసర సరుకులు, కూరగాయ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొన్ని రోజులుగా గుడ్డు ధర ఆకాశానికి నిచ్చెన వేసింది. దీనికి తోడు పాఠశాలల్లో మధ్యాహ్నభోజనాన్ని వండి పెట్టే కార్మికులకు ప్రభుత్వం ప్రతినెలా వేయి రూపాయల చొప్పున గౌరవ వేతనం చెల్లించాల్సి ఉండగా ఆరు నెలలుగా అవి కూడా ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు.ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న రేటు వంట నిర్వాహకులకు గిట్టుబాటు కావడం లేదు. నిత్యావసర సరుకుల రేటు పెరగడంతో తమపై అదనపు భారం పడుతుందని వంట కార్మికులు వాపోతున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు 4 రూపాయల 97 పైసలు ఒక విద్యార్థికి (గుడ్డు లేకుండా) చెల్లిస్తున్నారు. మండలంలోని కొన్ని పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ఆరు నెలలుగా బిల్లు పెండింగ్‌లో ఉన్నాయి. 6–8 తరగతి చదువుతున్న ఒక విద్యార్థికి 7 రూ.ల 45 పైసలు (గుడ్డులేకుండా) చెల్లిస్తుంది. 6–8వ తరగతి వరకు బిల్లు పెండింగ్‌లో ఉన్నాయి. 10వ తరగతి విద్యార్థికి (గుడ్డుతో కలిపి) 9 రూపాయల 95 పైసలు చెల్లిస్తుంది. 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి నవంబరు బిల్లు పెండింగ్‌లో ఉంది.

## పెరిగిన గుడ్డు ధరతో సతమతం

మెనూ ప్రకారం వారంలో మూడు సార్లు విద్యార్థులకు కోడి గుడ్డు అందించాలి. ప్రస్తుతం కోడిగుడ్ల ధరలకు రెక్కలు రావడంతో ఏజెన్సీల నిర్వాహకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఒక కోడిగుడ్డుకు రూ.5 చెల్లిస్తుంది. కాగా మార్కెట్‌లో ఒక గుడ్డు ధర రూ.7 పలుకుతుంది. అలాగే కూరగాయల ధరలు చుక్కలనంటాయి. పెరిగిన నిత్యావసర సరుకులతో గిట్టుబాటు కావడం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు వాపోతున్నారు.

## గౌరవ వేతనంలో జాప్యం

మండలంలోని మధ్యాహ్న భోజనంలో కార్మికులు వివిధ గ్రామీణ పాఠశాలలు పనిచేస్తున్నారు. వారికి నెలకు వేయి రూపాయల చొప్పున అందిస్తుంది.ఆరు నెలలకు సంబంధించిన గౌరవ వేతనం రావాల్సి ఉంది. ఇచ్చే తక్కువ గౌరవ వేతనంతో సకాలంలో ఇవ్వకుండా జాప్యం చేస్తుందని విమర్శిస్తున్నారు.

## కార్యరూపం దాల్చని గత ప్రభుత్వం ప్రకటన..

రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనాన్ని రూ. 3 వేలకు పెంచుతున్నట్లు గత ప్రభుత్వం మార్చి నెలలో అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన కార్మికుడికి నెలకు గౌవర వేతనంగా వేయి రూపాయలు చెల్లిస్తున్నారు. దానిని రూ.3వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. నేటికీ కార్యరూపం దాల్చలేదు. త్వరగా రూ.3 వేలు అందివ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

## నెలకు రెండు వేలు నష్టపోతున్నాం

వారానికి మూడుసార్లు పిల్లలకు గుడ్డు పెడుతున్నాం. ప్రభుత్వం ఒక గుడ్డుకు 4 రూపాయలు చెల్లిస్తుంది. మాకు మార్కెట్‌లో 7 రూపాయల వరకు అమ్ముతున్నారు. గుడ్డు రేటు పెరగడంతో 2 రూపాయలు నష్టపోతున్నాము. నెలకు రెండు వేల నష్టం వస్తుంది.






**కట్ట, మల్లమ్మ శారదమ్మ పెద్దకోడపాక పాఠశాల**

## సరుకులు ఉద్దెర తెచ్చి వండి పెడుతున్నా..

ఊళ్లో సావుకారితాన సరుకులు ఉద్దెర తెచ్చి పిల్లలకు వంటచేసి పెడుతున్నాను. రెండు నెలలుగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నా.. సావుకారి సరుకుల పైసలు ఇవ్వమంటున్నాడు. నా వద్ద అన్ని పైసలు లేవు. సార్లు దయుంచి జల్దీ బిల్లులు ఇవ్వాలి.
మింగు,సునీత మైలారం పాఠశాల

## తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక పోతున్నా..

ఆరు నెలలుగా బిల్లులు అందడం లేదు. పేద విద్యార్థులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే మధ్యాహ్న భోజన పథకం మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక సహకారాలు చేస్తున్న ప్రకారం బిల్లులు చెల్లించడం లేదు. ప్రతినెల అప్పులు తెచ్చి పెడుతున్నాము. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్లు మధ్యాహ్న భోజనం పథకం కింద గుడ్డుకు నాలుగు రూపాయలు చొప్పున కట్టిస్తున్నారు కానీ ఒక గుడ్డుకు ఏడు రూపాయలు పడుతుంది నెలకు 30 వేల రూపాయలు ఖర్చు పెట్టుబడి అవుతుంది 6 నెలలు అంటే 1,80,000 అవుతుంది మాకు అప్పులు తెచ్చి పెట్టడం వల్ల కుటుంబం అప్పుల పాలు కావడం జరుగుతుంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి పెట్టే కార్మికులకు ప్రభుత్వమే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి. అంతేగాక ప్రభుత్వం ఉచితంగానే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి నెల 5వ తారీఖున మాకు జీతాలు బిల్లులు రావాలి. మా బాధ ఏ అధికారికి చెప్పినా పట్టించుకోరు. అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది.

**మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ, శాయంపేట బాలికల పాఠశాల**